## క్లుప్తంగా

### ఓటర్లను ప్రలోభాలకు గురిచేయొద్దు

**రుద్రవరం:** ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దని సీఐ చంద్రబాబు, ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం వారు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఓటర్లకు మద్యం, డబ్బు వంటివి అందజేసి ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయొద్దని, ప్రచారం 48 గంటల ముందే నిలిపేయాలని, పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నలుగురికి మించి గుంపులుగా ఉండకూడదని చెప్పారు.

### ఫలితాల నమోదు పక్కాగా ఉండాలి

**నంద్యాల టౌన్:** ల్యాబ్ టెక్నీషియన్లు రక్త నమూనాల సేకరించి, పరీక్షలు నిర్వహించిన అనంతరం తయారు చేసే రిపోర్టు వివరాలు పక్కాగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తెలిపారు. స్థానిక గాంధీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 15 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ శిబిరం గురువారం ముగిసింది.ఆయన మాట్లాడుతూ ప్రయోగ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా చూడాలని చెప్పారు. ఫలితాల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలన్నారు. సహాయ మలేరియా అధికారి వరప్రసాద్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బలక్ష్మయ్య పాల్గొన్నారు.

### సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి


అక్కా.. ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలి.. మహిళను ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా నాగినిరవి సింగారెడ్డి

**నంద్యాలటౌన్:** మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని నాగిని రవి సింగారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ అబ్దుల్ మజీద్, 34వ వార్డు ఇన్‌చార్జ్ జాకీర్ బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

# మేనిఫెస్టో మాయం చేసే మోసగాడు చంద్రబాబు

**బొమ్మలసత్రం:** తన మేనిఫెస్టో ప్రజలకు కనిపించకుండా మాయం చేసిన మోసగాడు చంద్రబాబు నాయుడని, ప్రజలు మోసగాళ్లను గెలిపించరని వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. స్థానిక 32వ వార్డు బొమ్మలసత్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ తన 45 ఏళ్ల రాజకీయం జీవితంలో ప్రజలకు కనిపించకపోయినా నంద్యాల మొత్తం తానే అభివృద్ధి చేసినట్లు చెబుతున్నాడని విమర్శించారు. కరోనా సమయంలో తాము ప్రజలకు అండగా నిలిచి సేవ చేశామని, నాడు టీడీపీ నాయకుల జాడ ఏమైందని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయలేని వారికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే నర్సింగ్ కాలేజీ, గోరుకల్లు నుంచి అమృత్ పథకం ద్వారా నంద్యాలకు నీటి తరలింపు కార్యక్రమాలు చేపడతామని, వైఎస్ జగన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నంద్యాల జిల్లాకు రూ.2 వేల కోట్లు రాబోతున్నాయన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, నాయకులు ఖాసిం, దస్తగిరి, అశోక్‌రెడ్డి, ఆర్టీసీ భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రైల్వే మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, దాల్‌మిల్ అమీర్, అనంతలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.


నంద్యాల 32వ వార్డులో శిల్పా రవి నిర్వహించిన ప్రచారానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు

**నంద్యాల(అర్బన్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడమే కాకుండా మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. మండలంలోని అయ్యలూరు గ్రామంలో గురువారం జేసీఎస్ మండల కన్వీనర్ బసవేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రవికుమార్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచాను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు.


అయ్యలూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

### సంక్షేమాభివృద్ధిని కొనసాగించుకుందాం


ప్రచారానికి ముందు ఎల్లావత్తులలో గ్రామ దేవతకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

**రుద్రవరం:** ఎన్నికల్లో ఈనెల 13వ తేదీన ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించుకుందామని మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు ముందుగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసి కలిసి కట్టుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ గెలిపించుకుంటే అందరికీ మరింత మంచి జరుగుతుందని చెప్పారు.

## ప్రచారం..


చాగలమర్రిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సిద్ధార్థరెడ్డి, బాబులాల్

**చాగలమర్రి:** వైఎస్సార్ సీపీ నాయకుడు సిద్ధార్థరెడ్డి గురువారం మండల కేంద్రంలో జి.కుమార్‌రెడ్డి, షేక్ బాబులాల్ వీరభద్రుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

**శిరివెళ్ల:** మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ముమ్మరంగా ప్రచారం చేశారు. గంగుల అవంతిక, సిద్ధార్థరెడ్డి, గంగుల కుటుంబ సభ్యులు బృందాలుగా విడిపోయి ఇంటింటి ప్రచారం చేశారు. ముబారక్‌పేట, నూరాన్‌పేట, పసులపేట, రెడ్డిపేట, జెండాపేట, చాపలపేట, పోలీస్‌లైన్, ముల్లాపేటలో ఓట్లను అభ్యర్థించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికల్లో ఎంపీగా పోచా బ్రహ్మానందారెడ్డి, ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, నజీర్, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, హిస్టరీ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ హఫీజ్, చాంద్, తంబా అబ్దుల్లా, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, దాదిరెడ్డి తిమ్మరాయుడు, మహ్మద్‌బాషా, దొర్నిపాటి రఫీ, గౌండా ఇబ్రహీం, ముల్లా అన్వర్ బాషా, సర్దార్, ముడిమేల నాగరాజు, అల్లాబకాష్, పెద్దన్న, చంద్ర, సయ్యద్ హుసేన్, పసుల ప్రతాప్, జాకిర్ పాల్గొన్నారు.


శిరివెళ్లలో ప్రచారం చేస్తున్న దృశ్యం


నూరాన్‌పేటలో ప్రచారం చేస్తున్న సిద్ధార్థరెడ్డి


శిరివెళ్లలో ప్రచారం చేస్తున్న గంగుల అవంతిక

**గోస్పాడు:** సంక్షేమానికి పాటుపడుతున్న వారికి ఓటు వేయాలని శిల్పా రెడ్డి అన్నారు. మండలంలోని జూలేపల్లి గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.


జూలేపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న శిల్పారెడ్డి


ఉయ్యాలవాడలో నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఉయ్యాలవాడ :** ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూర్చిన జగనన్నను మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తూ, ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ మేకల ఓబులేసు, సచివాలయ కన్వీనర్ లాలమ్మగారి హుసేని, ముసాని శివశంకర్‌రెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, నాగుల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.


హరివరంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ

ప్రతి పక్ష నేత చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దని ప్రజలకు మంచి చేసే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరొక సారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని హరివరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పల్లె మహేశ్వరరెడ్డి, ఎర్రి శ్రీనివాస రెడ్డి, పోచా రాధమ్మ, దుత్తల మీనాక్షి, రమణమ్మ, అరుణమ్మ, మహేశ్వరరమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.